# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, మే 10, 2026






## గొల్లపూడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.రైతుల సమస్యల పై తక్షణ ఆదేశాలుకొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన మంత్రి, అక్కడ ఉన్న రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ధా న్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అధి కారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, పారద ర్శకంగా కొనుగోళ్లు సాగాలని స్పష్టం చేశారు.నిధుల విడుదలపై డీసీఎంఎస్ వినతిఈ పర్యటనలో కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పాల్గొని, పౌరసరఫరాల శాఖ నుండి డీసీఎంఎస్‌కు రావాల్సిన నిధులపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. అలాగే డీసీఎంఎస్ పరిధిలో రైతులకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మైలవరం జనసేన ఇంచార్జ్ అక్కల గాంధీ, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్,వివిధ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, ఉన్నతాధికారులు, రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాదానికి గురైన బిగ్ టీవీ ప్రతినిధి రాజేష్‌కు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
రోడ్డు ప్రమాదంలో గాయపడి మచిలీపట్నం సర్వజన ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బిగ్ టీవీ ప్రతినిధి రాజేష్ ను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ల బుల్లయ్య శనివారం మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో పరామర్శించారు.తక్షణమే స్పందించిన మంత్రినిన్నటి రోజున రాజేష్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర, వెంటనే స్పందించి ఆస్పత్రి వైద్యులను అప్రమత్తం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నేడు ఆస్పత్రికి చేరుకున్న మంత్రి, రాజేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.అందుతున్న వైద్య సేవలు - వైద్యుల వివరణరాజేష్‌కు అందుతున్న చికిత్సపై మంత్రి వైద్య బృందంతో చర్చించారు. ఈ సందర్భంగా వైద్యులు స్పందిస్తూ రాజేష్‌కు ప్రాణాపాయం తప్పిందని వెల్లడించారు. తలకు స్వల్ప గాయమవ్వడంతో సిటీ స్కాన్ చేశామని, రిపోర్టులన్నీ ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.మరో 24 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచి, అనంతరం డిశ్చార్జ్ చేస్తామని మంత్రికి వివరించారు.పరామర్శించిన ప్రముఖులు:రాజేష్‌ను పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్, మాజీ కౌన్సిలర్ బత్తిన దాస్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ బోయిన రాజు, ఇలియాస్ పాషా తదితరులు ఉన్నారు.



## నేర నియంత్రణలో కృష్ణా జిల్లా పోలీసుల రికార్డు రాష్ట్రంలోనే నెంబర్-1



మచిలీపట్నం/ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి
రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం అద్భుత ప్రతిభ కనబరిచింది. ముఖ్యంగా మహిళల భద్రత, శారీరక దాడుల నివారణలో రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచి తన ప్రత్యేకతను చాటుకుంది. ముఖ్యమంత్రి అభినందనలురాష్ట్ర స్థాయి ఎస్పీల 7వ ఉన్నత స్థాయి సమీక్షా సమావే శంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు కృష్ణా జిల్లా పోలీసుల పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించారు. సమగ్ర నేర నియంత్రణలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా 4వ స్థానంలో నిలవగా, మహిళా రక్షణలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవడంపై జిల్లా ఎస్పీకి, సిబ్బందికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.విజయానికి కారణమైన ముందస్తు చర్యలుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే లక్ష్యంగా తాము చేపట్టిన వినూత్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణాలుమహిళా భద్రత శక్తి టీంల నిరంతర పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఫిర్యాదులపై తక్షణ స్పందన.
బాడీలీ అఫెన్సెస్ నియంత్రణ: శారీరక దాడులు, గొడవలను అరికట్టడంలో సమర్థవంతమైన బీట్ వ్యవస్థ, ముందస్తు చర్యలు.సాంకేతికత నేరాల నివారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం. పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం.నేరరహిత సమాజమే లక్ష్యంప్రజల సహకారం, పోలీసులపై ఉన్న నమ్మకం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి, కృష్ణా జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయక పోతే తాసిల్దార్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తాం






**పండించిన పంటకు గన్ని బ్యాగ్ లు కూడా అందించలేని ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇదేనా**

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
మాటలకే తప్ప చేతలలో కూటమి ప్రభుత్వ పనితీరు శూన్యం అని, రబీలో పండించిన ధాన్యానికి కనీసం మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకపోతే తాసిల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు హెచ్చరించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్య పేట మండలం బండిపాలెం గ్రామంలో స్థానిక రైతులతో కలిసి ధాన్యా కల్లాలను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులను కూటమి ప్రభు త్వం నట్టేట ముంచిందని అన్నారు.రబీలో పం డించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించకపోవడం దారుణం అనిమాటలకే తప్ప చేతలలో కూటమి ప్రభుత్వ పనితీరు శూన్యం అని విమర్శించారు.నియోజకవర్గంలో మార్క్ ఫైడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయకపోవడం వలన దళారుల వ్యవస్థ రైతులను దోచుకుంటుందన్నారు. స్థానిక శాసనసభ్యులు, అధికారులు స్పందించకపోతే రైతు ఉద్యమం చేస్తాం అని కేసులకు భయపడ మన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రస్తుతం కొంతమంది మిల్లర్లు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించకపోవడం బాధాకరమన్నారు.కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు మిల్లర్లకు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తూకం, రవాణా, గని సంచులు , పట్టాలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.రైతు సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.రైతులు అధైర్య పడవద్దు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు వైసిపి అండగా ఉంటుంది అని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా రైతు విభాగ కార్యదర్శి బెదడం సత్యనారాయణ, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు సప్పిడి సాయిబాబా, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు, మండల బీసీ సెల్ విభాగ అధ్యక్షులు గుడికందుల సత్యనారాయణ, గౌరవరం గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నబత్తుల శ్రీనివాసరావు, గౌరవరం గుండబోయినపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదోరి కిషోర్, అంగడాల సత్యనారాయణ, మండల కార్యదర్శి మందడపు జగదీష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, కసరగడ్డ వెంకటేశ్వర్లు, నల్లాని సుబ్బారావు, జవ్వాజి రామారావు, కాసరగడ్డ సీతారామయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, బండి సిద్ధయ్య , పెంట నరసింహారావు, బొల్లం వెంకటయ్య, అంగడాల సత్యనారాయణ, గూడపాటి వెంకటేశ్వర్లు, జవాజి లక్ష్మయ్య, కాసరగడ్డ చంద్రమౌళి, కొమరి కృష్ణ, బుల్లెట్ అప్పారావు, నెమలి రవీంద్ర, మార్కాపూడి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతికతతో పట్టాదారు పాసు పుస్తకాలు

**- ఎన్నడూ లేని విధంగా సురక్షిత ఫీచర్లతో పంపిణీ**

**- భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి..**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ/ఏ కొండూరు: దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా తీర్చిదిద్దుతోందని.. అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానం అనుసంధానంతో పట్టాదారు పుస్తకాలను రాజ ముద్రతో అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శనివారం ఎ.కొండూరు మండలం, మాధవరంలో జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. 702 మంది స్థానిక లబ్ధిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భూమి అం టే కుటుంబానికి ఉద్వేగాలతో ముడిపడిన అంశమని.. ఈ నేపథ్యంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు సరికొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే జరగ్గా.. శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అను సంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. భద్రతా ఫీచర్లతో ఈ పుస్తకాలు రూ పొందిం చినట్లు తెలిపారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసు పుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలు కుదరవని స్పష్టం చేశారు. అత్యంత కచ్చితత్వంతో మన భూ ములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా భూమికి సంబం ధించిన వివరాలను కంప్యూటర్‌లో, మొబైల్‌లో చూసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**అన్నదాతలు లక్షాధికారులు కావాలి: ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు**

రైతులు లాభదాయకమైన పంటలు సాగుచేసి.. వ్యవసాయంతో పాటు పాడికి ప్రాధాన్యమిస్తూ ముందుకెళ్లాలని, అన్నదాతలు లక్షాధికారులు కావాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఉద్యానపంటలు సాగుదిశగా వెళ్తూ ప్రకృతి సేద్య విధానాలను అవలంబిం చాలన్నారు. ఎ.కొండూరు ప్రాంతాన్ని అగ్రీ, హార్టీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. నాలుగు మండలాల పరిధిలోని భూ భద్రత లభిస్తుందని పేర్కొ న్నారు. ఇంటింటికీ కృష్ణాజ లాలు అందిం చే



చాలా ప్రైవేటు భూములు 22ఏలో ఉన్నాయని.. ఈ భూములను 22ఏ నుంచి తొలగించి యజమానులకు భూహక్కులు కల్పించాలని కోరారు. అన్ని వర్గాల్లోని పేదలకు వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

ప్రతి తండాలో సిమెంటు రోడ్లు

ఉండేలా చేయడంలో తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం అందిస్తున్న పట్టదారు పాసుపుస్తకాలు సెక్యూ రిటీ ఫీచర్లతో ఉన్నాయని.. యజ మాను లకు పూర్తిస్థాయిలో కార్యక్రమాన్ని ఎ.కొండూరులో ప్రాంతంలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిం చేలా కృషిచేయనున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్ర మంలో తిరువూరు ఆర్‌డీవో ఎ.కుమార్, తహసీల్దార్ ఎం.ఉదయ భాస్కర రావు, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాస రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, డివిజనల్ విజిలెన్స్ కమిటీ సభ్యులు వాసు తదితరులు పాల్గొన్నారు



## ప్రజల ఆరోగ్యసంరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యం : పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి, పెడన
పెడన మండలం కొంకేపూడి, ఈదుముడి గ్రామాలలో కీ"శే" కాగిత వెంకట్రావు జలధారణ ద్వారా నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రతి గ్రామంలో ప్రజలకు త్రాగు నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది అని తెలిపిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలి: సీఐ ఏసుబాబు




మచిలీపట్నం /ప్రజాభూమి క్రైమ్ ప్రతినిధి
మ చిలీప ట్నం, బ ల రామునిపేట యువత మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రాబర్ట్‌సన్‌పేట సీఐ ఏసుబాబు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి బలరామునిపేటలో డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో యువత పెడదారి పట్టడానికి డ్రగ్స్ ప్రధాన కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, స్నేహితుల ప్రోద్బలానికి లొంగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల కలిగే అనర్థాలను, శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను ఆయన వివరించారు.చట్టపరమైన చర్యలు డ్రగ్స్ వాడటం లేదా సరఫరా చేయడం నేరమని, పట్టుబడితే కఠినమైన చట్టాలు మరియు శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులు కేవలం చదువుపైనే ఏకాగ్రత పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏసుబాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,పాల్గొన్నారు.

## అభాగ్యుడికి స్ఫూర్తి అండ నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
కష్టాల్లో ఉన్న వారికి తాము న్నా మంటూ స్ఫూర్తి ఫౌండే షన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. మచిలీపట్నం బలరామునిపేట రజకులవారి వీధికి చెందిన ముంజులూరు ప్రసాద్ అనే నిరుపేదకు ఫౌం డేషన్ ఆధ్వర్యంలో రూ. 7,116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.దీన స్థితిలో ఉన్న ప్రసాద్ కుటుంబంగతంలో అనారోగ్య కారణాల వల్ల ప్రసాద్ మోకాలి క్రింది భాగం వరకు కాలును కోల్పోయారు. వయోభారం, శారీరక వైకల్యం తోడ వడంతో ఆయన ఎటువంటి పని చేయలేని స్థితిలో ఉన్నారు. దీంతో ఆయన కుటుంబం పూట గడవ డమే కష్టంగా మారి తీవ్ర ఆర్థిక ఇబ్బం దుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఈ విషయాన్ని గమ నిం చిన ఆయన బంధువులు స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా, సభ్యులు తక్షణమే స్పందించారు.ముందుకు వచ్చిన దాతలుఈ సేవా కార్యక్ర మంలో భాగంగా పలువురు దాతలు తమ వంతు సహా యాన్ని అందించారు ఈడే నాగార్జున: రూ. 5,000వాసుదేవ హనుమంతరావు: రూ. 1,116 టి. మాణిక్యాలరావు: రూ. 1,000మొత్తం రూ. 7,116 నగదును ప్రసాద్‌కు అందజేసి భరోసా కల్పిం చారు. కృతజ్ఞతలు మరియు ప్రశంసలుతమ కష్ట కాలంలో ఆపన్నహస్తం అందించిన దాత లకు, ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు ముంజులూరు ప్రసా ద్ కు టుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో స్ఫూర్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని స్థానికులు కొనియాడారు.

## పెదపట్నంలో వైభవంగా వివాహ వేడుక

**తరలివచ్చిన రాజకీయ హేమాహేమీలు**

**నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**

**కూటమి నేతల సందడితో పండుగ వాతావరణం**



మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి
మచిలీపట్నం రూరల్ బందరు మండలం పెదపట్నం గ్రామంలో శుభకార్యం సందడి మిన్నంటింది. తెలుగుదేశం పార్టీ నాయకులు దాసి విజయకుమార్ మేనల్లుడు సుధాకర్ - నీలిమల వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు జిల్లా స్థాయి రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు భారీగా తరలివచ్చి నూతన దంపతులను ఆశీర్వదించారు.వధూవరులకు మంత్రి శుభాకాంక్షలుఈ వివాహ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెళ్లి వేడుకలో సందడి చేసిన ఆయన, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని మంత్రి ఆకాంక్షించారు.మంత్రి కొల్లు రవీంద్రతో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారువీరంకి గురుమూర్తి కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు & గౌడ్ కార్పొరేషన్ చైర్మన్.గోపు సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి.మీనమల్లి నాగేశ్వరరావు గోకవరం పీఏసీఎస్ అధ్యక్షులు. లంకె శేషగిరి క్లస్టర్ ఇంచార్జ్.తెలుగు యువత నేతలుశేఖర్, లంకె హరి చేబోయిన సత్యం (మాజీ ఎంపీటీసీ), బసవాని మంగరాజు తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.అలాగే జనసేన పార్టీ నుంచి కొట్టే వెంకట్రావు, శాయన శివయ్య తదితరులు హాజరై వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో అనంత సురేష్ పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో కోలాహలంముఖ్య నాయకుల రాకతో పెదపట్నం గ్రామం జనసందోహంగా మారింది. కూటమి కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వివాహ వేడుక కనుల పండువగా సాగింది.



# అంగన్వాడీ నియామకాల్లో అవకతవకలపై దుమారం

## -అర్హులకు అన్యాయం -అనర్హులకు పోస్టులు -ఐసీడీఎస్ అధికారులపై తీవ్ర ఆరోపణలు -న్యాయం కోసం ఆందోళనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేద మహిళలకు ఉపాధి కల్పించాల్సిన అంగన్వాడీ పోస్టులు రాజకీయ సిఫారసులు, అవినీతి బారిన పడుతున్నాయన్న భావన ప్రజల్లో పెరుగుతోంది. అర్హతలు కాదు... అండదండలే ప్రమాణమా అనే సందేహాలు ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి జిల్లాలో అంగన్వాడీ నియామకాల ప్రక్రియపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్వాడీ ఆయా, సహాయకురాళ్ల నియామకాల్లో భారీ అవకతవకలు జరిగాయని అర్హులు, గ్రామస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. అర్హతలు ఉన్న స్థానిక మహిళలను పక్కనబెట్టి, నేతల సిఫార్సులతో అనర్హులను ఎంపిక చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల హిందూపురం పట్టణంలోని 20వ వార్డు బోయపేట-1 అంగన్వాడీ కేంద్ర సహాయకురాలి నియామకంలో తనకు అన్యాయం జరిగిందంటూ ఎరుకుల భారతి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట తన చిన్నారులతో కలిసి ఆందోళనకు దిగడం జిల్లాలో చర్చనీయాంశమైంది. స్థానికురాలిగా అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ తనను పక్కనబెట్టి రాజకీయ ప్రభావంతో మరొకరికి పోస్టు కట్టబెట్టారని ఆమె ఆరోపించింది. అదే విధంగా చిలమత్తూరు మండలం బి.శెట్టిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ అంగన్వాడీ ఆయా పోస్టు నియామకంలోనూ అవినీతి జరిగిందని గ్రామ మహిళలు హిందూపురం ప్రెస్‌క్లబ్ వేదికగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఎంపికైన అభ్యర్థి సి.అనూష కర్ణాటక రాష్ట్రంలో చదివిందని, పదో తరగతిలో తక్కువ మార్కులు వచ్చినప్పటికీ నాయకుల అండతోనే ఐసీడీఎస్ అధికారులు ఆమెను ఎంపిక చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. స్థానికంగా అర్హతలు ఉన్న మహిళలను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.



**నిబంధనలు పక్కన బెట్టారా...:** అంగన్వాడీ నియామకాల నిబంధనల ప్రకారం సంబంధిత కేంద్ర పరిధిలో నివసించే స్థానిక మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. స్థానికంగా అర్హులు లేని పరిస్థితుల్లో మాత్రమే ఇతర ప్రాంతాల అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోవాలి. అయితే బోయపేట, బి.శెట్టిపల్లి నియామకాలలో ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక అర్హులైన మహిళలు దరఖాస్తు చేసినప్పటికీ అధికారుల నిర్ణయాలు రాజకీయ ప్రభావంతో మారిపోయాయని బాధితులు చెబుతున్నారు. దీంతో నియామక ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కూటమి నేతల పెత్తనం ఆరోపణలు :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా శిశు సంక్షేమ శాఖలో రాజకీయ జోక్యం పెరిగిందని ఉద్యోగ వర్గాలు, అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. నేతల సిఫార్సులు లేకుండా పోస్టులు రావడం లేదన్న అభిప్రాయం జిల్లాలో బలంగా వినిపిస్తోంది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో కొంతమంది సీడీపీఓలు నిబంధనలను ఉల్లంఘిస్తూ నియామకాలు చేపడుతున్నారని, అర్హతలను పక్కనబెట్టి అనుకూల వ్యక్తులకు పోస్టులు కట్టబెడుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ధర్మవరం ఘటనతో బయటపడిన అక్రమాలు జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఈ ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ధర్మవరం సీడీపీఓగా పనిచేసిన ఎర్రా లక్ష్మిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం, ఇన్‌చార్జ్ సీడీపీఓకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం సంచలనం సృష్టించింది. నియామకాలలో జరిగిన అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. జిల్లావ్యాప్తంగా ఉన్న 12 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోనూ ఇలాంటి అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. త్వరలో మరి కొంత మంది సీడీపీఓలపై కూడా చర్యలు ఉండే అవకాశముందని శాఖ వర్గాల్లో చర్చ సాగుతోంది.



**నకిలీ బిల్లుల చెల్లింపులపై కూడా ఆరోపణలు...:** కేవలం నియామకాలకే పరిమితం కాకుండా, కొన్ని ప్రాజెక్టుల్లో వాహనాల బిల్లులు, ఇతర ఖర్చుల పేరుతో నకిలీ బిల్లులు సమర్పించి ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాలపై ఉన్నతాధికారులు ఆరా తీస్తుండడంతో జిల్లాలోని కొంతమంది ఐసీడీఎస్ అధికారుల్లో ఆందోళన నెలకొంది. న్యాయం కోసం అర్హుల పోరాటం హిందూపురం పట్టణంలోని 20వ వార్డు బోయపేట-1 అంగన్వాడీ కేంద్రంలో సహాయకురాలి పోస్టు నియామకంలో తనకు అన్యాయం జరిగిందంటూ ఎరుకుల భారతి గత నెల 27న తన చిన్నారులతో కలిసి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగింది. తాను స్థానికురాలినని, అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్లతో తనను పక్కనపెట్టి మరొకరిని ఎంపిక చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులను పలుమార్లు కలిసినా స్పందన లేకపోవడంతో చివరకు నిరసనకే దిగాల్సి వచ్చిందని తెలిపింది. చిలమత్తూరు మండలం బి.శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ ఆయా పోస్టు నియామకంపై కూడా గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రెస్ క్లబ్ వేదికగా మాట్లాడిన మహిళలు, ఎంపికైన అభ్యర్థి సి. అనూష కర్ణాటకలో చదివిందని, స్థానిక అర్హుల కంటే తక్కువ మార్కులు సాధించినప్పటికీ అధికార పార్టీ నాయకుల అండతోనే ఎంపిక జరిగిందని ఆరోపించారు. స్థానికంగా అర్హతలు ఉన్న మహిళలు ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి ఎంపిక ప్రక్రియ నిర్వహించారని మండిపడ్డారు.

**అర్హుల డిమాండ్ ఇదే...:** అంగన్వాడీ నియామకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, అనర్హులకు ఇచ్చిన పోస్టులను రద్దు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక అర్హులకు న్యాయం చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో పారదర్శకత లేకపోతే ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటుందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## నిబంధనలు పాటించని విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి-విద్యార్థి సంఘాల ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంస్థ నిర్వహిస్తున్న పట్టణంలో నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నారాయణ పాఠశాలలో ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తుండటంపై శనివారం పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలోని నారాయణ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఆరోపించారు. పాఠశాలలో విద్యార్థుల దగ్గర నుంచి వేల రూపాయల డబ్బులు వసూలు చేస్తోందని, కనీసం విద్యార్థులకు క్రీడా మైదానం, సైకిల్ స్టాండ్ వంటి సౌకర్యాలు కూడా కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దాంతోపాటు ఈ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, టై, బెల్ట్, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి వేల రూపాయలను తల్లిదండ్రుల నుండి దండుకుంటున్నారన్నారు. ఈ రకంగా ఫీజులు వసూలు చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఒకటి కూడా పాటించకుండా పాఠశాల నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ పాఠశాల యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బద్రీ, నాగేంద్రల సునీల్, నాజీర్, లక్ష్మీపతి, తరుణ్, వలిసాబ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

### -వార్డులో పర్యటించిన నాయకులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

వార్డుల్లోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 11, 12 వ వార్డుల్లో, మోడల్ కాలనీ 1, 2 ఎస్సీ కాలనీలో పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ తో కలిసి ఆయా ప్రాంతాల్లో నూతన రహదారులు, మురుగు కాలువల నిర్మాణం కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ ప్రాంతంలో రహదారులు అవసరం, మురికి కాలువల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టణ ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అంజలి, రహమాత్ బీ, బీజేపీ నాయకులు రమేష్ రెడ్డి, మోడల్ కాలనీ నాయకులు రామాంజినేయులు, దస్తగిరి సాబ్, మహబూబ్ బాషా, నగేష్, అయూబ్, గంగాధర్, వెంకటేశప్ప,నారాయణ స్వామి, యూనిట్ ఇంచార్జ్ మురళి దేశాయి, బూత్ ఇంచార్జిలు లోకేష్, మజీద్ ఖాన్, తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు అరుణమ్మ, గంగరత్నమ్మ, బీజేపీ నాయకులు రవితేజ, రవికుమార్, జనసేన నాయకులు శివ పాల్గొన్నారు.



## కళా సర్కిల్ వద్ద వాల్మీకుల దీక్ష ఒక ప్రత్యేక ఘట్టమని గుర్తు చేసుకున్న ఎంపీ అంబిక

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్లో శనివారం నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ శ్రీ వాల్మీకి మహర్షి ప్రతిష్ట మనసుకు ఆనందంగా ఉందన్నారు. వాల్మీకి సమాజ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. వాల్మీకి బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడిపించాలని కోరారు. అలాగే ఎర్రగుంట సర్కిల్ను "వాల్మీకి సర్కిల్"గా అభివృద్ధి చేయాలని సూచించారు. 2016లో ధర్మవరం కళా సర్కిల్ వద్ద ప్రారంభమైన వాల్మీకుల దీక్ష ఈ ప్రాంత చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, తెలుగుదేశం నాయకులు షరీఫ్, రసూలు, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి, బీజేపీ నాయకులు చంద్ర, కాటమయ్య, చంద్ర రాఘవ్, పి.సుధాకర్, మద్దిలేటి, మాజీ ఎంపీపీ రంగయ్య, బావమ్మ, బాబయ్య, వాల్మీకి సంఘ నాయకులు, కూటమి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధి పనులను పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరుమండలంలోని గాండ్లపాడు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష పరిశీలించారు. గాండ్లపాడు గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పాండ్ 3 పనులు, మస్టర్ నందు కూలీల హాజరు క్షేత్ర స్థాయి నందు పరిశీలించడం జరిగింది. అదే విదంగా ఎండ తీవ్రత ఎక్కువ గా ఉన్నందున కూలీలకు పని ప్రదేశం నందు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందించారు. కూలీలు ఉదయం 6 గంటలకు పనులకీ హాజరై మొదటి ఫోటో తీసుకొని 2 వ ఫోటో 4 గంటలు దాటినా తరువాత 10 గంటలకు 2 వ ఫోటో ఖచ్చితంగా తీసుకోవాలని సిబ్బందికి కూలీలకు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఏపీఓ తులసి ప్రసాద్, సాంకేతిక సహాయకులు శంకర్ హాజరు కావడము జరిగింది.


## కుమారుడిని తల్లి చెంతకు చేర్చిన పోలీసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కుటుంబ సభ్యులకు చెప్పకుండా బెంగళూరు నుండి వచ్చిన 11 ఏళ్ల బాలుడిని స్థానిక టూ టౌన్ పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లి చెంతకు చేర్చారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరులోని ఆర్.టి.నగర్ పరిధిలో ఉన్న పుష్పనహల్లి ప్రాంతానికి చెందిన భాషా కుమారుడు రేషన్ మూడు రోజుల క్రితం ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా లోకల్ రైలులో హిందూపురంకు చేరుకున్నాడు. అనంతరం బాలుడు హిందూపురం పట్టణంలోని రహమత్ పురం ప్రాంతంలో తిరుగుతుండగా స్థానిక మెకానిక్ ఇమ్రాన్ గమనించి మానవత్వంతో హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి అప్పగించారు. పోలీసులు బాలుడిని విచారించగా తన తల్లి పేరు యాస్మిన్, తమది పుష్పనహల్లి ప్రాంతం అని మాత్రమే చెప్పగలిగాడు. ఫోన్ నంబర్, పూర్తి చిరునామా వంటి వివరాలు తెలియజేయలేని పరిస్థితి ఉండటంతో పోలీసులు సాంకేతిక ఆధారాలు,ప్రత్యేక సమాచార సేకరణ ద్వారా బాలుడి తల్లి యాస్మిన్ తాజ్ చిరునామాను గుర్తించి ఆమెను సంప్రదించారు. దీనిపై స్పందించిన యాస్మిన్ తాజ్ బెంగళూరు నుండి హిందూపురంకు చేరుకోగా శనివారంబాలుడు రేషన్‌ను సురక్షితంగా ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడిని క్షేమంగా గుర్తించి తల్లి చెంతకు చేర్చడంలో సహకరించిన రహమత్ పురంకు చెందిన మెకానిక్ ఇమ్రాన్‌ను పోలీసులు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ కరీం మాట్లాడుతూ, తల్లితండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, పిల్లలు కనిపించకపోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కాగా కుమారుడిని సురక్షితంగా అప్పగించడం పట్ల తల్లి యాస్మిన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేడుకగా ముత్యాలమ్మ, ముత్యాలయ్య గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి పిచ్చటూరు.

పిచ్చాటూరు మండలం కీలపూడిలో జరుగుతున్న ముత్యాలమ్మ కొలుపు అత్యంత వైభవంగా జరుగుతోంది. ముత్యాలమ్మ కొలుపు లో రెండవ రోజైన శనివారం సాయంత్రం స్వామి, అమ్మవార్ల ను ట్రాక్టర్ పై అధిష్టించి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. అనంతర మంగళ వాయిద్యాలు, డప్పుల మోత లతో స్వామి, అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. కీలపూడి గ్రామ ప్రజలు కొబ్బరి కాయలు కొట్టి, మంగళ హారతులతో స్వామి, అమ్మ వార్లకు స్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్త పాలు పద్మనాభం, యాదవ కుల పెద్దలు గ్రామోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం సాయంత్రం కంకణం ధరించిన దీక్షాపరుల అగ్నిగుండం ప్రవేశం ఉంటుందని ఆలయ ధర్మకర్త పాలు పద్మనాభం తెలిపారు.

## రేణిగుంట గౌసియా ఆశ్రమంలో వైభవంగా ఉరుసు ఉత్సవవేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణము గౌసియా ఆశ్రమంలో (మిరియాల బాబా) వైభవంగా ఉరుసు ఉత్సవాలు నిర్వహించారు. హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నం అన్న పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ఆధ్వర్యంలో మిరియాల బాబా గౌసియా ఆశ్రమం లో 67వ వార్షిక ఉరుసు చందన మహోత్సవాన్ని పురస్కరించుకొని మిరియాల బాబా ప్రియ శిష్యుడైన రేణిగుంట ఎల్లమ్మ గుడి ధర్మకర్త పూల దాము రెడ్డి వారి ఇంటి నుండి ఆశ్రమానికి చేర్చిన చందనాన్ని ఆశ్రమ పీఠాధిపతి, స్టేట్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి హజరత్ ఖ్వాజా జుబేర్ హయత్ ఖాదరీ స్వీకరించి ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చందనాన్ని ఫకీర్ల భక్తి విన్యాసాలు, భక్తి గీతాలాపనల తో అశేష భక్త జనసమూహం నడుమ రేణిగుంట పురవీధుల్లో ఊరగించారు. అట్టి ఊరేగించి ఆశ్రమానికి చేరిన చందనాన్ని మత గురువులైన తిరుపతి ఖాదరీయా పీఠాధిపతి సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ, రేణిగుంట గౌసియా ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ అధ్యక్షతన ఫాతెహా కార్యక్రమాన్ని అత్యంత భక్తి పారవశ్యం తో నిర్వహించి దర్గా కి చందనాన్ని అర్పించి అనంతరం చందన ప్రసాదాన్ని విచ్చేసిన అశేష భక్తులకు పంచి పెట్టారు. దస్తగిరి స్వామి పేరిట అన్న ప్రసాదాన్ని సుమారు 1500 పైన భక్తులకు వితరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసులతో పాటు పక్కా రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండి భక్తులు తమ మొక్కలు చెల్లించుటకు విచ్చేసారు. పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ విచ్చేసిన పట్టణ సాయి బాబా గుడి నిర్వాహకులను, భక్తులను ఉరుసు కార్యక్రమానికి ఆహ్వానించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఫాతెహా నిర్వహించి అనంతరం గంధమును ఊరేగింపు జరిపారు. ఉరుసు ఉత్సవంలో భాగంగా ఆశ్రమం ఆవరణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం రాత్రి ఆశ్రమం ఆవరణంలో ఖవ్వాలీ పాట కచేరి నిర్వహించారు. భక్తులు ఆశ్రమంలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

## ఈసెట్ ఫలితాల్లో 'పురం' ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినిలు ఏపీ ఈసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు కీర్తి తెచ్చారు. ఏపీ ఈసెట్ ఫలితాల్లో కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణ మూర్తి నాయుడు తెలిపారు. ఫార్మసీ విభాగం నుండి ఎస్. గ్రీష్మ సాయి రెడ్డి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించగా, యం. పూజ 7వ ర్యాంకు, షేక్ అమీనా త్యాహ్రిం 9వ ర్యాంకు, సుఫియా సారా 12వ ర్యాంకు, ఎస్. సానియా సుల్తానా 15వ ర్యాంకు, అంరీన్ బాను 24వ ర్యాంకు, షేక్ అర్షియా 31వ ర్యాంకు, మిస్బా సదాఫ్ 38వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు. అలాగే సుమయా 58వ ర్యాంకు, షేక్ ముస్కాన్ 62వ ర్యాంకు, నదీమా 107వ ర్యాంకు, లిఖిత 131వ ర్యాంకు, తస్మియా దౌలత్ 163వ ర్యాంకు, సౌమ్య 183వ ర్యాంకు, రఫియా సుల్తానా 233వ ర్యాంకులు సాధించారు. ఈసీఈ విభాగం నుండి ఈ. బిందు 517వ ర్యాంకు, ఎస్. ధనుష 773వ ర్యాంకు, వి.భవ్యశ్రీ 966వ ర్యాంకు సాధించగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన యం.పూజిత 610వ ర్యాంకు సాధించిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జీ. కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ కళాశాల ప్రతిష్టను నిలబెడుతున్న విద్యార్థినిలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థినిలు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.



## రూ.2.61 కోట్లతో గాంధీ పార్క్ నిర్మాణం... ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన వ్యయం

### పార్క్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డుతో వెలుగులోకి వచ్చిన ఖర్చుల వివరాలు

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట,

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన గాంధీ పార్క్ నిర్మాణ వ్యయం ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. మున్సిపాలిటీ అధికారులు పార్క్ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులో నిర్మాణానికి సంబంధించిన నిధుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించడంతో ఈ అంశం పై స్థానికులు చర్చించుకుంటున్నారు. బోర్డులో పొందుపరిచిన వివరాల ప్రకారం గాంధీ పార్క్ నిర్మాణానికి వివిధ గ్రాంట్ల ద్వారా మొత్తం రూ.2 కోట్ల 61 లక్షల 39 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎన్‌యూడీఏ గ్రాంట్ ద్వారా రూ.66 లక్షల 95 వేల రూపాయలు, 13వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా రూ.30 లక్షలు, ఎస్ఎఫ్‌సీ గ్రాంట్ ద్వారా రూ.20 లక్షలు, ఎస్‌డీఎస్ గ్రాంట్ ద్వారా రూ.90 లక్షలు, 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ ద్వారా రూ.23 లక్షల 36 వేల రూపాయలు, మున్సిపాలిటీ గ్రాంట్ ద్వారా రూ.31 లక్షల 8 వేల రూపాయలు వినియోగించినట్లు బోర్డులో వివరించారు. ప్రస్తుతం ఈ పార్క్ నాయుడుపేట ప్రజలకు సాయంత్రం వేళల్లో విశ్రాంతి కేంద్రంగా మారింది. చిన్నారులు ఆటలు ఆడుతూ, కుటుంబాలు సమయం గడుపుతూ పార్క్‌ను వినియోగిస్తున్నారు. అయితే పార్క్ నిర్మాణానికి ఖర్చు చేసిన మొత్తాన్ని చూసిన పలువురు ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల వద్ద నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను అభివృద్ధి పనులకు వినియోగించడం సర్వసాధారణమే అయినప్పటికీ, ఒక పార్క్ నిర్మాణానికి ఇంత భారీ మొత్తంలో ఖర్చు అవసరమా అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజాధన వినియోగంలో పారదర్శకత ఉండాలని, ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి నిర్మాణ పనిపై ప్రజలకు పూర్తి సమాచారం తెలియాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన బోర్డు ద్వారా ఖర్చుల వివరాలు ప్రజలకు అందుబాటులోకి రావడం మంచి పరిణామమని, అదే సమయంలో పనుల నాణ్యత, అవసరం, ఖర్చుల సమర్థతపై కూడా ప్రజలు చర్చించుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



# పోరుమామిళ్ల పట్టణంలో మితిమీరుతున్న దొంగతనాలు, పట్టించుకోని పోలీసులు సిపిఐ

## రెక్కడితే గాని,డొక్కాడని కార్మికులపై పోలీసుల నిర్లక్ష్యం తగునా???- సిపిఐ




ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలో ఐదు నెలల నుండి ఏదో ఒక వీధిలో దొంగతనాలు జరుగుతు నిమ్మకు నీరెత్తినట్లు, పోలీసులు దొంగల పట్ల చేస్తున్న తీరు చాలా బాధాకరమని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, నష్టపోయిన బాధితులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో ఐదు నెలల నుండి మోటార్ రివైండింగ్ షాపుల లో దొంగతనాలు, పాప్ కాన్ ఇంత యజమాని కరిముల్లా ఇంట్లో ఐదు లక్షల డబ్బులు, 54 గ్రాముల బంగారం, 22 తులాలు వెండి, చిల్లర అంగళ్లలో, ఎలక్ట్రికల్ షాపులు, టిఫిన్ సెంటర్లో, జగనన్న కాలనీలో, మండలంలో చాలాచోట్ల, ట్రాన్స్ఫార్మర్లు, పగలగొట్టి దొంగతనాలు జరుగుతుంటే చూచి చూడనట్లు, పట్టీ పట్టనట్లు, పోలీసులు చేస్తున్న తీరు చాలా బాధాకరమని పట్టణంలోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అలాగే అర్జీలు పోలీసు వారికి ఇచ్చిన, ఎలాంటి స్పందన లేదు, ఒక్క దొంగను కూడా పట్టుకోలేదు, గతంలో ఒకసారి దొంగలను పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయకుండా, రెండు రోజులు స్టేషన్ పరిధిలో పెట్టుకొని, మళ్లీ వారిని విడిచిపెట్టిన పరిస్థితి, మొన్నకు మొన్న జగనన్న కాలనీలో, నరసింగపల్లి, కమ్మవారిపల్లె, ఈ విధంగా మండలంలో చాలా గ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్లు, లో పగలగొట్టి దొంగతనం చేసే పరిస్థితి, రెండవసారి దొంగతనం చేయడానికి వెళ్లి తాళాలు పగలగొడుతుంది సీసీ కెమెరాల్లో పట్టుబడి వారిని పోలీసు వారికి అప్పజెప్పినప్పటికీ, వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేసులు నమోదు చేయకుండా ఇంటికి పంపించిన పరిస్థితి, ఈ విధంగా దొంగలు, దొంగతనాలు చేస్తుంటే పోలీసులు వారిని ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలిపెడుతుంటే, పట్టణంలోని ప్రజలు పోలీసులు వెనక ఉండి దొంగతనాలు చేస్తున్నారేమో అని పలు అనుమానాలు బలంగా రేకెత్తించడం జరిగింది. గతంలో పోరుమామిళ్ల పట్టణంలో ఎన్నడు జరగని విధంగా దొంగతనాలు జరుగుతున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు పోలీసు వారు ఉండడం చాలా బాధాకరం, సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వారే దొంగలుకు అండగా ఉంటే మాకు రక్షణ ఎవరూ అని పట్టణంలోని షాపు యజమానులు, ఇంటి యజమానులు భయాందోళన చెందుతున్నారని ఈ తీరును మార్చుకొని ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా, నష్టపోయిన షాపు యజమానులకు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంగతనాలు జరిగిన బాధితులు కరిముల్లా, చెన్నారెడ్డి, రమణయ్య ఆంజనేయులు, భాష ,మార్కెట్ రూములో అబ్దుల్ బాషా మహమ్మద్ హుస్సేన్, సిపిఐ నాయకులు పిడుగు పేరయ్య, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తరలింపునకు బ్రేక్

### అనుమతి తప్పనిసరన్న వీఆర్వో



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని సంటిగారిపల్లెలో శనివారం ప్రభుత్వ సెలవును అడ్డుపెట్టుకుని కొందరు జెసిబిలతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. గ్రామ సమీపంలోని కుంట నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించిన వీఆర్వో ప్రభాకర్ రెడ్డి పనులను నిలిపివేయించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గృహ లేదా వ్యవసాయ అవసరాల కోసం గ్రావెల్ కావాలనుకునే వారు ఖచ్చితంగా తహసీల్దార్ ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## చెత్తను ఇచ్చి.. నిత్యావసరాలు పట్టుకెళ్లండి

### మాధవరంలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం



ప్రజాభూమి, సిద్ధవటం: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వచ్ఛ రథం' వాహనం ప్రజలకు, ముఖ్యంగా పేద వర్గాలకు ఎంతో మేలు చేస్తుందని జనసేన పార్టీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీలేఖ భర్త శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్లాస్టిక్, ఇనుము వంటి వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం వల్ల అటు పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు, ఇటు నిరుపేదలకు ఆర్థికంగా ఆసరా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో వీరాంజనేయ స్వామి 26వ వార్షికోత్సవం -నేటి నుంచి తిరునాళ్ళ ప్రారంభం



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని లింగంపల్లి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాల 26వ వార్షికోత్సవాలు నేటి నుంచి మంగళవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు శింగంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈరోజు గణపతిపూజ, పుణ్యాహవచనం, నవకలశ స్థాపన, పంచామృతాభిషేకం, ఆకుపూజ. సాయంత్రం అష్టోత్తరనామార్చన వుంటుంది. సోమవారం ఉదయం పంచామృతాభిషేకం, ఆకుపూజ. 11 గంటల నుంచి అన్నప్రసాద వితరణ. సాయంత్రం సహస్రనామార్చన. రాత్రికి చెంచునాటక ప్రదర్శన వుంటుందని మంగళ వారం హనుమత్ జయంతి సందర్భంగా రుద్రాభిషేకం, పంచసింధూరాభిషేకం, రుద్రహోమం, అష్టోత్తర హోమం, పూర్ణాహుతి. ఉ. 11 నుంచి మ. 3 వరకు అన్నదానం. సాయంత్రం వడమాల పూజ, సహస్రనామార్చన. అనంతరం రాత్రి గ్రామోత్సవం నిర్వహిస్తారు. లింగంపల్లి, కడపాయపల్లి, మంగళవాండ్ల పల్లి గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, భక్తులంతా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన అతికారి కృష్ణ

### క్రిష్ణ ను ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులు



ప్రజాభూమి, రాజంపేట: శనివారం రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ భువనగిరిలోని శ్రీశ్రీశ్రీ భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్రానికి సుపరిపాలన అందించాలని, రాజంపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ధర్మకర్తలు, యువకులు అతికారి కృష్ణకు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భువనగిరి పల్లి గ్రామ పెద్దలు, యువకులు, ధర్మకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కడప అల్మాస్పేట సర్కిల్ దగ్గర హై టెన్షన్

### -ఎమ్మెల్యే మాధవి రెడ్డి





ప్రజా భూమి, కడప సిటీ : మతసామరస్యానికి,స్నేహభావానికి, కుల మతాలతో సంబంధం లేకుండా సోదర భావానికి ప్రతీకగా ఉన్న మన కడప నగరంలో కొన్ని దుష్ట శక్తుల స్వార్థపూరితప్రేరేపణల కారణంగా ఈరోజు కడపనగరం లోని అల్మాస్ పేట వద్ద కొద్ది పాటి ఘర్షణలు జరగడం చాలాదురదుష్టకరం అన్నారు. అన్నిమతాలపండుగలు,ప్రార్థనలకు నిలయమైనమనకడప నగరంలో ఎప్పుడు కూడా ప రమత ద్వేషాలకు తావులేదు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు సాటి పౌరుని విశ్వాసాలను, సాంప్రదాయాలను గౌరవించాల్సిందే. కడప నగరంలో మతసమారస్యానికి, శాంతిభద్రతలకు విఘాతం క లిగించేదుష్టశక్తులప్రయత్నాలను మన కూటమి ప్రభుత్వం సహించే ప్రసక్తే లేదు.కడపలో సర్వమత సమ్మేళనం, సోదర భావం కొనసాగవలసినదే.కడ పలో మతసామరస్యాన్ని దెబ్బతీసేదుష్టశక్తులప్రయత్నాలను మన కూటమి ప్రభుత్వం సాహించే ప్రసక్తే లేదు.కూటమి ప్రభుత్వంలో దుష్టశక్తులపై చ ట్ట ప్రకారం కఠిన చర్యలు త ప్పవు అన్నారు.విజ్ఞులైన కడ ప ప్రజలుదుష్టశక్తులఉచ్చులో పడకుండా దుష్టశక్తుల ప్రయ త్నాలను విఫలం చేసి కడపలో మతసామరస్యాన్ని, సోదర భావాన్ని ఎప్పటిలాగే కొన సాగించి కడప ను దేశానికే ఆదర్శవంతంగా నిలుపుతారు అని ఆశిస్తూన్నామనిఎం.ఎల్ ఏ మాధవి రెడ్డి ప్రజలను కోరారు.

## గ్రంథాలయంలో విజ్ఞానం, వినోదం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
గ్రంథాలయాల వలన విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందవచ్చునని సంఘసేవ కులు జీవి చంద్రశేఖరా చారి అన్నారు .పోరమామిళ్ల గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది మరియు జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపీర్, గంగయ్య, ఖాసీం వల్లిల ఆధ్వర్యంలో గత రెండు వారాలుగా జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని చంద్రశేఖరాచారి శనివారం సంద ర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగా రాలన్నారు.ఇక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞా నవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు భారీ సంఖ్యలో గ్రంథాలయానికి రావడం హర్షించదగ్గ విషయమన్నారు.విద్యార్థులకు నీతి కథలు, పద్యాలు ,దేశభక్తి గేయాలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు దాదా పీర్, ఖాసీం వల్లి లను అభినందించారు. బహుమతుల ప్రదానం: శుక్రవారం నాడు పోరుమామిళ్ల గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విజేతలతో పాటు పాల్గొన్న 40 మంది విద్యార్థులకు సంఘ సేవకులు చంద్రశేఖరాచారి శనివారం బహుమతులను అందజేశారు.ఈ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచిన విద్యార్థులను చంద్రశేఖరాచారి అభినందిం చారు .విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు సుబ్బారావు, ఆలమూరు వెంకటస్వామి ,పవన్ కుమార్, ఖదీర్ బాషా, రంగనాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గండి అంజన్న ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు



ప్రజాభూమి, చక్రాయపేట
రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ మహాసంప్రోక్షణ, జీర్ణోద్ధారణ, మహా కుంభాభిషేక మహోత్స వాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ వెంకటస్వామి లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజాస్వాముల ఆధ్వర్యంలో అంకురార్పణ కార్యక్రమంతో మహోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నా రు. మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు రామసహస్ర తులసీ లక్షార్చన పూజను వైభవంగా నిర్వహించారు. త్రేతాయుగ చరిత్ర కలిగిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వేద మంత్రోచ్చారణల నడుమ శుద్ధి పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, చతుర్థనార్చన, మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హనుమాన్ శోభాయాత్రకు సీఐ శ్రీరామ్ కు ఆహ్వానం



ప్రజాభూమి,పులివెందుల
ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర కు రావాలని హిందూ ఐక్యవేదిక సభ్యులు శివారెడ్డి, లోకేష్, శ్రీకాంత్ , మధు లు శనివారం అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఐక్యవేదిక ఆధర్వంలో ఈనెల 12న నూతన ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు శ్రీ హనుమాన్ శోభయాత్ర కార్యక్రమాన్ని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి హాజరై హనుమాన్ శోభ యాత్రలో పాల్గొనాలని వారు సీఐ శ్రీరామ్ ను కోరారు.

## పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా చూడండి

### -అధికారులకు తెలిపిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని స్థానిక చిన్నకొండారెడ్డి కాలనీలో నెలకొన్న యూజిడీ, ఎస్టీపి, త్రాగునీటి సమస్యలను స్థానిక ప్రజలకు వైయస్ మనోహర్ రెడ్డి దృష్టి కి తీసుకొచ్చారు. ఇందుకు ఆయన సంబంధిత మునిసిపల్ కమిషనర్ ముని కుమార్ అధికారులతో కలిసి సమస్య ఉన్న ప్రాంతాలను శనివారం పరిశీలించి తగిన సూచనలు చేసి సమస్యను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించా రు. అదేవిధంగా వేసవి లో పులివెందుల మున్సిపా లిటీ పరిధిలో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుం డా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## చివరి ఆయకట్టుకు నీరు అందించడమే లక్ష్యం మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల బ్రాంచ్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టుకు నీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం వేముల మండల పరిధి లోని పీబీసీ కాలవలో పేరుకుపోయిన జమ్మును తొలగించే పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా పీబీసీ కాలవల్లో జమ్ము పేరుకుపోవడంతో నీటి ప్రవాహం మందగిం చిందని చెప్పారు. దీంతో రైతులకు సాగునీరు అందించడం కష్టతరంగా మారిందన్నారు. సమస్య పరిష్కారానికి జేసీబీల సహాయంతో కాలవల్లో పేరుకుపోయిన జమ్మును తొలగిస్తున్నామని వెల్లడించారు.జమ్ము తొలగింపుతో నీటి ప్రవాహం వేగవంతమై, అన్ని చెరువులకు సమర్థవంతంగా నీరు చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీల చైర్మన్లు మల్లికార్జునరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జయరామి రెడ్డికి శ్రీ గంగమ్మ తల్లి దేవస్థాన మహోత్సవ ఆహ్వానం



ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించనున్న ధ్వజ, శిఖర, ప్రతిష్టా మహోత్సవాల ఆహ్వాన పత్రికను తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డికి ఆ గ్రామ టీడీపీ నాయకులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జయరామి రెడ్డిని ఆహ్వానించిన వారిలో రమణా రెడ్డి, చంద్రా రెడ్డి, ప్రసాద్, రామసుబ్బా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల
హైదరాబాద్లో నిర్వహించిన ప్రముఖ పారిశ్రామిక వేత్త జి.ఎన్. నాయుడు సంస్మరణ సభకు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు.జి.ఎన్. నాయుడు సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , జోనల్ కో ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతుంది

### రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ధీమా



ప్రజాభూమి, రాజంపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కు ఎన్డీయే కూటమి భాగస్వామిగా జనసేన పార్టీ అన్ని విధాలా సిద్ధంగా ఉందని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ ప్రకటించారు. శనివారం తిరుపతిలో జనసేన అధిష్ఠానం ఆదేశాల మేరకు ఉమ్మడి కడప మరియు చిత్తూరు జిల్లాల కీలక నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను ఆయన రాజంపేటలో మీడియాకు, కార్యకర్తలకు వివరించారు.స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహరచన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆరని శ్రీనివాసులు, టీసీ వరుణ్ సమక్షంలో ఈ భేటీ అత్యంత కీలకంగా సాగిందని ఆయన తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఎదుర్కోవడానికి రాజంపేట నియోజకవర్గంలో జనసేన శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయని, పార్టీ క్షేత్రస్థాయిలో ఎంతో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ.. "రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరాయంగా కృషి చేస్తారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, జనసేన తన సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం" అని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక ఎన్నికల్లో గెలుపు అనివార్యమని, అందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

